6న కామర్స్ పీజీ అధ్యాపకుల వార్షిక సదస్సు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 5 : ఓయూ కామర్స్ విభాగం పీజీ అధ్యాపకుల వార్షిక సదస్సును బుధవారం నిర్వహించనున్నట్లు విభాగం హెడ్ ప్రొఫెసర్ డి.చెన్నప్ప తెలిపారు. కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించనున్న సదస్సులో విభాగానికి సంబంధించిన వివిధ అంశాలను చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ కళాశాల నుంచి కనీసం ఇద్దరు అధ్యాపకులు హాజరవుతారని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు మహిళా దినోత్సవం

అమీర్‌పేట్, మార్చి 5: సనత్‌నగర్ జెక్‌కాలనీలో మహిళా దినోత్సవం బుధవారం జరుగుతాయని నిర్వాహకులు కుర్రా కృష్ణకుమారి తెలిపారు. కాలనీలోని 2-ఏ రోడ్డులో ఉదయం 10 : 30 గంటలకు వేడుకలు ప్రారంభమవుతాయని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా కాలనీ మహిళలు పరస్పర పరిచయ కార్యక్రమం, మహిళా దినోత్సవ ప్రాముఖ్యతపై మహిళలచే తమ అభిప్రాయాలు, ఆటల పోటీలు, 5 మంది విశిష్ట మహిళలకు సన్మానాలు, ఆటల పోటీల్లో ప్రతిభ చాటిన వారికి బహుమతుల ప్రదానం ఉంటుందని పేర్కొన్నారు. అనంతనం కాలనీ మహిళలంతా కలిసి సహపంక్తి భోజనం చేస్తారని కృష్ణకుమారి తెలిపారు. కాలనీ కిట్టి పార్టీ గ్రూప్ మహిళల ఆధ్వర్యంలో జరుగనున్న వేడుకల్లో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.

మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి

స్థానికులతో కలిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, మార్చి 5 : ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అందుబాటులో ఉంటానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం బేగంపేట్ డివిజన్‌లోని పీజీరోడ్డులోని డిమ్మీ పాన్ షాప్ నుంచి జవహర్‌నగర్ వరకు రూ.32 లక్షలతో నిర్మించ తలపెట్టిన వీడీసీసీ నిర్మాణ పనులకు కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరితో కలిసి శంకుస్థాపన చేశారు. తలసాని మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పీజీ రోడ్డులో దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వరదనీటి కాల్వ నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. ఇవే కాక వైట్ సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, శ్రీహరి, ప్రవీణ్, కిశోర్, సంజయ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

సీతాఫల్‌మండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులతో సమావేశమైన సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

నీటి సరఫరాలో ఇబ్బందులు రావొద్దు

సికింద్రాబాద్, మార్చి 5 : వేసవిలో నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా తీరుతెన్నులు, వేసవి కార్యాచరణ పై మంగళవారం సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సికింద్రాబాద్ పరిధిలో రోజుకు 25.50 ఎంజీడీల మేరకు నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు జరిపామని చెప్పారు. వేసవిలో కూడా సరఫరాలో లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అడ్డగుట్ట, మెట్టుగూడ, తార్నాక, సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్ల పరిధిల్లో కలిసి 195 పవర్ బోర్లను తాము ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలకు అందుబాటులో నిలిచేలా చర్యలు తెసుకోవాలని కోరారు. జలమండలి డీజీఎం వై.కృష్ణ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ పరిధిలో సరఫరాలో ఏ ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు అన్విత్, వరుణ్ పాల్గొన్నారు.

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం

నిరుపేదలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. మేడిబావి ప్రాంతానికి చెందిన హర్మీందర్‌కౌర్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా.. ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ మంగళవారం ఎల్ఓసీ రూ.లక్షా 50వేలను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ శైలజ, నాయకులు పాల్గొన్నారు.

- సికింద్రాబాద్, మార్చి 5

వెంకటేశంయాదవ్ సేవలు మరువలేనివి

మోండా మార్కెట్‌లోని తలసాని వెంకటేశంయాదవ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు

మారేడ్‌పల్లి, మార్చి 5 : మోండా మార్కెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు తలసాని వెంకటేశంయాదవ్ 16వ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. మోండా మార్కెట్‌లో ని ఆయన విగ్రహానికి మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తోపాటు తన సోదరులు నర్సింగ్‌యాదవ్, శంకర్‌యాదవ్, మహేశ్‌యాదవ్, ధర్మేంద్రయాదవ్, స్కైలాబ్ యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ.. మోండా మార్కెట్‌లో కార్మికులు, వ్యాపారుల సమస్యల పరిష్కారం కోసం వెంకటేశం యాదవ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి, బీఆర్ఎస్ నాయకులు ఆకుల హరికృష్ణ, అత్తెల్లి మల్లికార్జున్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీహరి, రాములు, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

23న 'ప్రేరణ' రాష్ట్రస్థాయి పోటీలు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 5: తెలంగాణ కామర్స్ అసోసియేషన్ (టీసీఏ) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అంతర్ కళాశాలల కామర్స్ ఫెస్ట్ 'ప్రేరణ' ను 23న నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, మహాత్మాగాంధీ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. టీసీఏ అధ్యక్షుడు ప్రొఫెసర్ చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ జాస్తి రవికుమార్, సెంట్రల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్ మాట్లాడుతూ వర్సిటీల స్థాయిలో అఫిలియేటెడ్ కళాశాలల బీకాం విద్యార్థుల పోటీలను 15 నుంచి 20వ తేదీల మధ్య నిర్వహిస్తారని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో సికింద్రాబాద్‌లోని పీజీ కళాశాలలో ఈ నెల 23న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

బీదలబస్తీ సమస్యలు పరిష్కరించాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్‌ను బీదల బస్తీవాసులు మంగళవారం విజ్ఞప్తి చేశారు. బస్తీలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల జరిగిన బీదలబస్తీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సీతారాంను పద్మారావుగౌడ్ అభినందించారు. బస్తీ సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని పద్మారావుగౌడ్ సీతారాంకు సూచించారు. కార్యక్రమంలో బీదలబస్తీ కమిటీ సభ్యులు జీఎం మల్లేశ్, బాల్‌రాజ్‌గౌడ్, గోవింద్, రాజమౌళి, శేషగిరిరావు,

యశ్వంత్, లోకేశ్, శ్రీధర్, ఆంజనేయులు, సత్యనారాయణ, శ్రీనివాస్, గిరి, నాగరాజు పాల్గొన్నారు.

- సికింద్రాబాద్, మార్చి 5

అంకితభావంతో పనిచేయాలి

ప్రజా సమస్యలపై అంకితభావంతో పనిచేస్తూ, బీఆర్ఎస్ నాయకత్వం విధానాలపై నిబద్ధతతో వ్యవహరించే కార్యకర్తలు, నాయకులకు గుర్తింపు ఉంటుందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. అటువంటి వారికి తగిన సమయంలో అవకాశాలు వస్తాయని అన్నారు. బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలిగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం ఆమె సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మారావుగౌడ్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఆమెకు పద్మారావుగౌడ్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నారాయణ పాల్గొన్నారు.

- సికింద్రాబాద్, మార్చి 5

ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగం నుంచి 28 మంది డిగ్రీ లెక్చరర్, జూనియర్ లెక్చరర్ పోస్టులకు ఎంపికయ్యారు. వారిని విభాగం హెడ్ ప్రొఫెసర్ డి.చెన్నప్ప అభినందించారు. కార్యక్రమంలో కామర్స్ విభాగం డీన్ ప్రొఫెసర్ గంగాధర్, ప్రొఫెసర్లు నరేశ్‌రెడ్డి, రంజని, డాక్టర్ రామేశ్వర్‌రావు పాల్గొన్నారు. – ఉస్మానియా యూనివర్సిటీ

కులవృత్తులకు ప్రభుత్వ సహకారం

మడ్‌ఫోర్డ్‌లో మాడ్రన్ ధోభీఘాట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

కంటోన్మెంట్/బొల్లారం, మార్చి 5: కులవృత్తుల వారు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం కంటోన్మెంట్‌లోని మడ్ ఫోర్డ్ ధోభీఘాట్‌లో రూ.80లక్షలతో ఏర్పాటుచేసిన మాడ్రన్ ధోభీ ఘాట్‌ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో మోడ్రన్ ధోభీ ఘాట్లను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. కుల సంఘాలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందేలా చూస్తామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో బార్ల తరహాలోనే కల్లు బార్లను ఏర్పాటు చేసే దిశగా ఆలోచిస్తున్నామన్నారు. అనంతరం మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఆర్థికంగా ఇబ్బంది కరమైన పరిస్థితి ఉన్నప్పటికీ ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ, బీసీ వెల్ఫేర్ కమిషనర్ బాల మాయాదేవి, మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ ఎండీ చంద్రశేఖర్, కాంగ్రెస్ నేతలు వెన్నెల, నంది కంటి రవి, రజక సంఘం నేతలు సత్యనారాయణ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యా శిక్షణకేంద్ర భవనం ప్రారంభం..

దేశ పౌరులను, విద్యార్థులను తీర్చిదిద్దే కేంద్రంగా జిల్లా విద్యా శిక్షణ (డైట్)కేంద్రం దోహదపడుతుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బొల్లారంలో రూ.4.4 కోట్లతో నిర్మించిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, విద్యాశాఖాధికారి రోహిణి, ప్రిన్సిపాల్ సయ్యద్ హసన్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ సిబ్బంది, టీపీసీసీ కార్యదర్శి నరసింహన్ కన్నన్, అరవింద్, బాల్‌రాజు, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌నగర్‌లోని శ్రీనివాస సమాజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయంలో చికిత్స పొందుతున్న రోగులు, సహాయకులకు భోజన సదుపాయం కల్పించారు. దాతలు సుజాత నర్సింహాగౌడ్, సుశీల చేయూతతో 100 మందికి ప్లేటు, రెండు గిన్నెలను ఉచితంగా అందజేశారు. సాయి భక్తులు హుస్సేన్‌రెడ్డి సహకారంతో నిర్వహించిన అన్నదానంలో ట్రస్ట్ ప్రతినిధులు డి.పార్థసారథి, కృష్ణారెడ్డి, విఠల్‌రెడ్డి, మాణిక్‌రావు పాటిల్, ప్రసాద్, అరవింద్‌గౌడ్ పాల్గొన్నారు.

- అమీర్‌పేట్, మార్చి 5

'మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు'

సదస్సు సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 5: మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని వక్తలు అన్నారు. వంటగది నుంచి విశ్వంలోకి చేరుకున్నారని గుర్తు చేశారు. ప్రపంచం మహిళా ప్రపంచంగా మారిపోయిందని అభిప్రాయపడ్డారు. ఓయూలోని మహ్ లఖాబాయి చందా సెంటర్ ఫర్ వుమెన్స్ స్టడీస్ ఆధ్వర్యంలో 'ట్రాన్స్‌ఫార్మింగ్ వుమెన్స్ వరల్డ్: ప్రాక్టీసెస్ అండ్ పాసిబిలిటీస్' పై జాతీయ సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, హెన్రీ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ రేఖాపాండే హాజరయ్యారు. కార్యక్రమంలో సెంటర్ ఫర్ వుమెన్స్ స్టడీస్ డైరెక్టర్ డాక్టర్ సయీదా అజీమున్నీసా, అంబేద్కర్ రీసర్చ్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంగు, జ్యోతిబా పూలే రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చల్లమల వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

7న కాంట్రాక్ట్ అధ్యాపకుల సదస్సు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 5: విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ కాంట్రాక్ట్-తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో 7న సదస్సు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మంగళవారం ఆవిష్కరించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎ. పరుశురాం మాట్లాడుతూ.. 20 - 25 ఏండ్లుగా పనిచేస్తున్నా ఇప్పటికీ ఉద్యోగ భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యూలరైజ్ చేయాలని కోరారు. సదస్సుకు వక్తలుగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి, రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం, పాపిరెడ్డి, విశ్వేశ్వరరావు, రమా మెల్కోటే, జి.లక్ష్మణ్, మనోహర్, చింత సాయిలు, కృష్ణారావు హాజరవుతారని తెలిపారు.

మారేడ్‌పల్లి /కంటోన్మెంట్, మార్చి 5 : కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న జయంతిని జేబీఎస్ చౌరస్తాలో సాయన్న టీం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అన్నదానం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, సభ్యులు కిరణ్, శర్విన్, శ్రీహరి, సంతోష్, తేజ్‌పాల్, కుమార్, వినోద్, రవికుమార్, సదానంద్, చిన్న, గౌరిశంకర్, శ్రీనివాస్, మీనా భాస్కర్, మాధురి పాల్గొన్నారు.

● సాయన్న జయంతిని పురస్కరించుకొని బోయిన్‌పల్లిలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెండో వార్డులోని సిల్వర్ కంపౌండ్‌లోని సాయన్న విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు నరేశ్, రఫిక్, బాలరాజ్, అంజనేయులు, ధన్‌రాజ్, నయీం, శ్రీనివాస్, యాదగిరి, సందీప్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాయన్నకు ఘన నివాళి

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ అర్జున్‌రావు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 5: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అర్జున్‌రావు సూచించారు. 75వ గణతంత్ర దినం వేడుకల్లో భాగంగా సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్‌టీఎస్ఏ) ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ప్రొఫెసర్ అర్జున్‌రావుతో పాటు మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింత గణేశ్, లా మాజీ డీన్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, పొలిటికల్ సైన్స్ విభాగం హెడ్ ప్రొఫెసర్ చంద్రునాయక్, డాక్టర్ కొండా నాగేశ్వర్, ఫిలాసఫీ విభాగం హెడ్ డాక్టర్ వంశీధర్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఎస్‌టీఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్, విద్యార్థి నాయకులు మనోజ్, కిరణ్, ప్రసాద్, పల్లెర్ల సుధాకర్, సుమంత్, ఉదయ్, రాజు, బాబు, క్రాంతి, లావణ్య, విద్య, సమి, మధు పాల్గొన్నారు.

సీపీఎస్ అమలుపై.. నేడు ర్యాలీ

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 5: ఓయూలో పనిచేస్తున్న అధ్యాపకులకు సీపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ర్యాలీ నిర్వహించనున్నారు. సీపీఎస్ అమలు చేయాలని కోరుతున్నా అధికారుల నిర్లక్ష్యం వలన అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 11 గంటలకు ఆర్ట్స్ కళాశాల నుంచి పరిపాలనా భవనం వరకు నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలని అధ్యాపకులు కోరారు.

7న మహిళా శక్తి భవనం ప్రారంభం

కంటోన్మెంట్, మార్చి 5 : కంటోన్మెంట్‌లో నూతనంగా నిర్మించిన మహిళా శక్తి భవన్‌ను ఈ నెల 7న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్ తెలిపారు. 12న బొల్లారంలో జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్న డయాలసిస్ సెంటర్, రసూల్‌పురలోని స్ఫూర్తి పాఠశాలలో మొదటి అంతస్తు ప్రారంభోత్సవంతో పాటు, కంటోన్మెంట్ బోర్డు కార్యాలయ విస్తరణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. మంగళవారం కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి ప్రత్యేక సమావేశం జరిగింది. బోర్డు అధ్యక్షుడు, బ్రిగేడియర్ సోమశంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కంటోన్మెంట్ ముఖ్యకార్య నిర్వహణాధికారి మధుకర్‌నాయక్, నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత మృతికి సంతాపం ప్రకటించారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణ ప్రతిపాదనలకు కంటోన్మెంట్ బోర్డు ఆమోదం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం టీపీటీ బకాయిల్లో రూ.48.53 కోట్లు చెల్లించడంతో కాస్త ఊరట లభించిందని సీఈఓ తెలిపారు. కంటోన్మెంట్‌కు అదనంగా 2 ఎంజీడీ నీటిని విడుదల చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామని సీఈఓ తెలిపారు.

లాస్యనందిత మృతికి సంతాపంగా మౌనం పాటిస్తున్న బోర్డు అధ్యక్షుడు, బ్రిగేడియర్ సోమశంకర్, సీఈఓ మధుకర్ నాయక్, నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ

రక్తదాన శిబిరం

పద్మారావునగర్‌లోని సర్దార్ పటేల్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.హేమలత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అమర్నాథ శర్మ, ఎన్ఎస్ఎస్ అధికారులు బి.రాజశేఖర్‌రెడ్డి, కె.బాబు, తెలుగు ప్రొఫెసర్ బి.రమేశ్, పరిపాలనాధికారి రాహుల్ శిబిరాన్ని ప్రారంభించారు. గాంధీ దవాఖాన బ్లడ్ బ్యాంక్ వారు 75 యూనిట్ల

రక్తదానం సేకరించారు. రక్తదాతలకు ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు.

- బన్సీలాల్‌పేట్, మార్చి 5

ల్యాబ్ టెక్నీషియన్ల వేతనాలు పెంచాలి

బన్సీలాల్‌పేట్, మార్చి 5: వేతనాలను పెంచాలని కోరుతూ తెలంగాణ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండో వేతన సవరణ కమిషన్, కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మొదటి పీఆర్సీలో తమకు అన్యాయం జరిగిందని, ల్యాబ్ టెక్నీషియన్ల క్యాడర్‌కు ఆరోగ్య, ప్రమాద రిస్క్ ప్రత్యేక అలవెన్స్‌లను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు హరినాథ్, కార్యదర్శి మంచాల రవీందర్, కోశాధికారి రాజేందర్, ఉపాధ్యక్షుడు మహ్మద్ సలీం, కార్యదర్శి రమేశ్, బురాన్, వేణుగోపాల్, సునీత, భాస్కర్, ప్రకాశ్‌నాయుడు పాల్గొన్నారు.

వాతావరణ మార్పులపై పరిశోధనలు జరగాలి

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 5: వాతావరణ మార్పులపై లోతైన పరిశోధనలు జరిగాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి అన్నారు. ఓయూ జాగ్రఫీ విభాగంలో 'అర్బనైజేషన్ అండ్ క్లైమేట్ చేంజ్: స్ట్రాటజీస్ ఫర్ సస్టెయినబుల్ సిటీస్ త్రూ జియోస్పేషియల్ టెక్నాలజీస్'పై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. ది దక్కన్ జాగ్రఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియా (డీజీఎస్ఐ) 18వ అంతర్జాతీయ సదస్సుగా వ్యవహరించే ఈ సదస్సు ప్రారంభోత్సవాన్ని పీజీఆర్ఆర్‌సీడీఈ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథి లింబాద్రి మాట్లాడుతూ.. కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. మరో ముఖ్యఅతిథిగా హాజరైన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ) డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్‌చౌహాన్ మాట్లాడుతూ.. జియోస్పేషియల్ సాంకేతికతను వినియోగించుకుని సుస్థిర నగరాలను నిర్మించేందుకు తగిన వ్యూహాలు సిద్ధం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. సదస్సు కన్వీనర్, జాగ్రఫీ విభాగం హెడ్ ప్రొఫెసర్ అశోక్‌కుమార్ లొనావత్ మాట్లాడుతూ.. పట్టణీకరణ, వాతావరణ మార్పుల కారణంగా భూగోళంపై మార్పులు చోటుచేసుకుంటున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, డీజీఎస్ఐ అధ్యక్షుడు, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ సౌత్ బీహార్ వీసీ ప్రొఫెసర్ కేఎన్ సింగ్, ఓయూ యూజీసీ డీన్ ప్రొఫెసర్ మల్లేశం, డీజీఎస్ఐ సెక్రెటరీ జనరల్ ప్రొఫెసర్ బీసీ వైద్య, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ అశోక్‌కుమార్ లొనావత్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ మహ్మద్ అక్తర్ అలీ, ప్రొఫెసర్ బాలకిషన్ పాల్గొన్నారు.

సదస్సు సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్లు, ప్రతినిధులు